


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఏప్రిల్ 23, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

# నెత్తురోడిన కశ్మీరం...







- పర్యాటకులపై ఉగ్ర దాడి.. కాల్పులకు 26 మంది బలి
- 20 మందికి పైగా గాయాలు.. మృతుల్లో ఇద్దరు విదేశీయులు
- రక్తసిక్తమైన 'మినీ స్విట్జర్లాండ్'..
- పహల్గాం సమీపంలో ఘటన
- మా పనే: లష్కరే ముసుగు సంస్థ టీఆర్ఎఫ్
- ముష్కరులను వదలబోం: మోదీ..
- సౌదీ నుంచి అర్ధాంతరంగా వెనక్కి
- హుటాహుటిన కశ్మీర్‌కు అమిత్ షా..
- వాన్స్ పర్యటిస్తుండగానే ఘటన
- తీవ్రంగా ఖండించిన ట్రంప్, పుతిన్..

పహల్గాం/శ్రీనగర్/న్యూఢిల్లీ: అందాల కశ్మీరం ఎరుపెక్కింది. ఉగ్ర ఉన్మాదం మరోసారి ఒళు విరుచుకుంది. పర్యాటకులపై తూటాల వర్షం కురిసింది. వారిపై ఉగ్ర ముష్కరులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాంలోని బైసారన్ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ దారుణానికి 26 మంది పర్యాటకులు బలయ్యారు. 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులున్నారు. వారిలో ఒకరు నేపాలీ కాగా మరొకరిది యూఏఈ. మరో ఇద్దరు స్థానికులు కాగా మిగతావారు కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, యూపీ, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందినవారు. ఐ2019లో పుల్వామాలో సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై టెర్రరిస్టులు కాల్పులకు దిగి 47 మందిని పొట్టన పెట్టుకున్న అనంతరం కశ్మీర్‌లో జరిగిన అతి పెద్ద దాడి ఇదే. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇది తమ పనేనని పాకిస్తాన్‌కు చెందిన నిషేధిత ఉగ్ర సంస్థ లష్కరే తొయిబా తాలూకు ముసుగు సంస్థ ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీతో సహా పార్టీలకు అతీతంగా నేతలంతా దాడిని ముక్త కంఠంతో ఖండించారు. ఉగ్రవాదులది మతిలేని ఉన్మాదమంటూ మోదీ మండిపడ్డారు. "ఈ హేయమైన దాడికి పాల్పడ్డ వారిని వదిలే ప్రసక్తే లేదు. వారందరినీ చట్టం ముందు నిలబెడతాం. ముష్కరుల కుటిల అజెండా ఫలించబోదు. ఉగ్రవాదంపై రాజీలేని పోరు జరపాలన్న మా సంకల్పం మరింత బలపడింది" అని ప్రకటించారు. "మృతుల కుటుంబీకులకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడ్డవారు వెంటనే కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులందరికీ అన్నివిధాలా సాయం అందజేస్తున్నాం" అని ప్రధాని పేర్కొన్నారు. సౌదీ అరేబియాలో ఉన్న ఆయన విషయం తెలియగానే పర్యటనను అర్థంతరంగా ముగించుకుని భారత్ తిరిగొచ్చారు. అంతకుముందు సౌదీ నుంచే కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అనంతరం కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ దేకా తదితర ఉన్నతాధికారులు, ఢిల్లీలో ఉన్న జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తదితరులతో షా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

మిగతా 2లో



## సమష్టితత్వంతో ఏదైనా సాధ్యమని

# హిరోషిమా చాటింది

- హిరోషిమా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆ నగరం మాదిరే పోరాటానికి చిహ్నం తెలంగాణ అని వెల్లడి
- అక్కడి పీస్ మెమోరియల్ పార్క్ వద్ద నివాళి
- ముగిసిన సీఎం బృందం జపాన్ పర్యటన..
- నేడు హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్: 'ప్రజలు సమష్టిగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి చూపించిన నగరం హిరోషిమా. హిరోషిమా మాదిరిగానే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం తెలంగాణ. హిరోషిమా నగరానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హిరోషిమా అసెంబ్లీలో మాట్లాడుతూ పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో చివరి రోజైన మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో కూడిన తెలంగాణ రైజింగ్ బృందం బిజీబిజీగా గడిపింది. రెండో ప్రపంచ యుద్ధంలో భాగంగా 1945 ఆగస్టు 6న అమెరికా జరిపిన అణు బాంబు దాడిలో నామరూపాల్లేకుండా ధ్వంసమైన హిరోషిమా నగరంలో సీఎం రేవంత్ బృందం పర్యటించింది. వివిధ ప్రాంతాలను సందర్శించడంతోపాటు

మిగతా 2లో

# మహేశ్‌బాబుకు ఈడీ సమన్లు

- సాయిసూర్య డెవలపర్స్ కేసులో నోటీసులు
- 28న విచారణకు రావాలని ఆదేశం
- ఈ సంస్థకు ప్రచారకర్తగా పనిచేసిన మహేశ్‌బాబు
- ఆయనకు రూ.5.9 కోట్లు చెల్లించినట్లు గుర్తింపు





## 'భూ భారతి'ని దుర్వినియోగం చేస్తే ఉపేక్షించం: మంత్రి పొంగులేటి

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

విలేకరులుగా పనిచేయాలనుకుంటున్న వారికి
ఇదే మా ఆహ్వానం

హైదరాబాద్ కేంద్రంగా వెలువడుతున్న
వార్తా మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో
జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలవారిగా
పనిచేయాలని ఆసక్తి ఉన్న
విలేకరులకు ఇదే మా ఆహ్వానం

గణేష్ సాగర్
నెట్ వర్క్ ఇంచార్జ్
Cell : 919908710655






# దేశంలోనే అతిపెద్ద సభ!

# చరిత్రలో నిలిచేలా బీఆర్ఎస్ రజతోత్సవం!

## 400 మంది అతిథులు కూర్చునేలా బాహుబలి వేదిక!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు గ్రామగ్రామాన పండుగ వాతావరణంలో ఇప్పటికే సిద్ధమవుతున్న పల్లెలు, పట్టణాలు కెసిఆర్ ను చూడాలని, వారి సందేశం వినాలని, ఈ సభని దేశంలోనే అతిపెద్దగా సభగా రికార్డు సృష్టించే అవకాశం ఉంది, గత రికార్డులు కూడా టిఆర్ఎస్ సభలే జాతీయస్థాయిలో పేరు తెచ్చుకున్న తెలంగాణ ఉద్యమ సభలు, నేడు ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సుమారు 1,300 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఏర్పాట్లు చకచకా కొనసాగుతున్నాయి. 400 మంది అతిథులు కూర్చునేలా బాహుబలి వేదిక ముస్తాబవుతున్నది. తెలంగాణ జిల్లాలోని గ్రామ గ్రామాన ఇంటింటికి ఒకరు. ఇద్దరూ కదిలే గులాబీ సైన్యంతో సభ విజయవంతమైన కృషి చేస్తున్న నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు ఈ సభని చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న బిఆర్ఎస్ గ్రామ, మండల, జిల్లా నాయకులు ప్రతి గ్రామంలో కేసీఆర్ సందేశం వినాలి, కెసిఆర్ ను చూడాలి అనే ఏకైక లక్ష్యంతో గ్రామ గ్రామాల నుంచి సైన్యంలో కదులుతున్న గులాబీ దండు, ఈ సభ చరిత్రని సృష్టించడం ఖాయం అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు....

యాదాద్రి భువనగిరి జిల్లా
వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

# ఇంటర్ ఫలితాలలో శ్రీ వాగ్దేవి విద్యార్థుల ప్రభంజనం



బాలాపూర్, వార్త మిర్రర్ : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో బాలాపూర్ ఎక్స్ రోడ్లో శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు ఏవైన ఫలితాలలో మేమే నెం.1 అనే విధంగా తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంఎ లో ఎంపీసీ గ్రూప్ లో ఏ. అక్షిత, ఏ. దీపక్, సి. దినేష్ అనే విద్యార్థులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2%అ౦% టాపర్స్ గా నిలిచారు. మరియు పి.జెష్నా, బి.గోపాల కృష్ణ, మార్కులు సాధిం%శీ% స్టేట్ 3 వ టాపర్స్ గా నిలిచారు. మరియు యూ. సృజన, ఏ. దేవి ప్రియా, ఎస్. జీతిన్, పి. మనీకాంత్ రెడ్డి, 465 మార్కులు సాధించి స్టేట్ 4వ టాపర్స్ గా నిలిచారు%౯౦% అదే విధంగా 460 మార్కులకు పైగా దాదాపు 42 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అంతే కాకుండా బైపీసీ లో బి.ప్రణతి 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి స్టేట్ మూడవ టాపర్ గా నిలవడం జరిగింది.. మరియు జూనియర్. ఇంటర్ సీ.ఈ.సీ లో 500 మార్కులకు గాను – కె. లావణ్య అనే విద్యార్థిని 490 మార్కులు సాధించడం జరిగింది. మరియు సీనియర్ ఇంటర్ లో బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను కె. సౌమ్య 993 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా మరియు ఎంపీసీ 1000 కి గాను అద్వైత్, రతన్ చంద్ అనే విద్యార్థులు 991మార్కులు సాంధించి స్టేట్ టాపర్స్ నిలిచారు..

ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనుంచిన విద్యార్థులను మరియు తల్లితండ్రులను కళాశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప , వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్లు పోలోజు రవికుమార్ , తిప్పర్తి నరసింహారెడ్డి అభినందించడం జరిగింది. అదే విధంగా విద్యార్థుల ఫలితాలకై కృషి చేసినందుకు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా అభినందించం జరిగింది.

# నేడే హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కోసం లైబ్రరీ హాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన దృష్ట్యా.. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అందుకే కేంద్ర కార్యాలయ ఉద్యోగులకు సెలవు ఇచ్చామని పేర్కొన్నారు. దీనికి బదులుగా జూన్ 14 రెండో శనివారం పని దినంగా పరిగణిస్తామని ప్రకటించారు. మంగళవారం జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్వో) మంగతాయారుతో కలిసి ఎన్నికల ఏర్పాట్లను అనురాగ్ జయంతి వివరించారు. పోలింగ్లో మొదటి ప్రాధాన్య ఓటు వేస్తేనే ఆ ఓటు చెల్లుబాటవుతుందని తెలిపారు. పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఒక ఓటు ఎక్కువ పొందినవారు విజేతగా నిలుస్తారని చెప్పారు. 25 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. బీజేపీకి ఓటు వేయకుంటే హిందువులు మిమ్మల్ని క్షమించరంటూ ఓటర్లనుద్దేశించి పలు ప్రాంతాల్లో అంటించిన పోస్టర్లను తొలగించామని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు పోలీసస్టేషన్లలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు వేయొద్దని, విప్ జారీ చేస్తామని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని కేటీఆర్ అనడం, హిందుత్వవాదులంతా బీజేపీకి ఓటు వేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్ అనడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు రాదా? అని విలేకరులు ప్రశ్నించగా.. ఆయా విషయాల్లో చట్ట ప్రకారం వ్యవహరిస్తామని ఆయన సమాధానమిచ్చారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందరూ వినియోగించుకోవాలని సెక్షన్ 123 చెబుతుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనవద్దంటూ బీఆర్ఎస్ తన కార్పొరేటర్లకు ఆదేశాలు జారీ చేయడంపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎఫ్జీజీ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి మంగళవారం ఈసీ కార్యాలయానికి లేఖ రాశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఓటింగ్లో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు పాల్గొనవద్దంటూ ఆ పార్టీ అధిష్ఠానం ఆదేశించిన నేపథ్యంలో పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలోని మొత్తం 112 ఓట్లకుగాను ఎంఐఎంకు 50, బీజేపీకి 24, బీఆర్ఎసకు 24, కాంగ్రెసకు 14 మంది ఓటర్లు ఉన్నారు. అయితే పోటీకి దూరంగా ఉన్న కాంగ్రెస్ తమ ఓటర్ల విషయంలో ఇప్పటికీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. బరిలో ఎంఐఎం, బీజేపీ మాత్రమే ఉండగా.. గెలుపు కోసం రెండు పార్టీలూ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఓటర్ల బలం ఎక్కువగా ఉన్నా.. తమ ప్రజాప్రతినిధులు కట్టు తప్పకుండా ఎంఐఎం కట్టడి చేస్తోంది. మరోవైపు ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకునేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పలు ఆఫర్లు ఇస్తున్నట్టు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని కొందరు బీఆర్ఎస్ ఓటర్లకు హామీ ఇస్తున్నట్టు సమాచారం. దీంతో వారు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఓటింగ్కు దూరంగా ఉంటారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది.

### సమష్టితత్వంతో ఏదైనా సాధ్యమని

# హిరోషిమా చాటింది

పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. తొలుత హిరోషిమా ప్రిఫెక్చురల్ (రాష్ట్ర ప్రభుత్వం) అసెంబ్లీకి రేవంత్ బృందం విచ్చేయగా వారికి స్పీకర్ తకాషి నకమోటో, శాసనసభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్బాబు మాట్లాడుతూ 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి లాంటి విలువలను పంచుకుందాం. పెట్టుబడులకు పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చాం. కలిసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దాం'అని అక్కడి ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే 50కిపైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో పనిచేస్తున్నాయని.. మరిన్ని కంపెనీలను ఏర్పాటు చేయాలని అక్కడి పారిశ్రామికవేత్తలను కోరారు. తెలంగాణను సందర్శించి రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అలాగే హిరోషిమా డిప్యూటీ గవర్నర్తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఆ తర్వాత హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులతో సీఎం సమావేశమయ్యారు. అనంతరం హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్ వద్ద సీఎం రేవంత్రెడ్డి, మంత్రి శ్రీధర్బాబు నివాళులర్పించారు. ఆపై అక్కడి గాంధీ మెమోరియల్ వద్ద పుష్పాంజలి ఘటించారు. జపాన్ పర్యటన ముగించుకున్న సీఎం రేవంత్ బుధవారం హైదరాబాద్కు తిరిగి రానున్నారు.

**పెట్టుబడులు రూ. 12,062 కోట్లు.. 30,500 ఉద్యోగాలు**

జపాన్ పర్యటనలో రూ. 12,062 కోట్ల పెట్టుబడులు, 30,500 ఉద్యోగాల సృష్టికి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇందులో అత్యధికంగా ఎన్టీటీ డేటా%-%నెయిసా నెట్వర్క్స్ హైదరాబాద్లో రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుందని పేర్కొంది. అలాగే మారుబెని కంపెనీ రూ. వెయ్యి కోట్ల ప్రారంభ పెట్టుబడి ద్వారా హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండ్రస్టియల్ పార్క్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుందని.. మొత్తంగా రూ. 5,000 కోట్ల పెట్టుబడుల అంచనాతో 30 వేల ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చిందని ప్రభుత్వం వెల్లడించింది. తోషిబా అనుబంధ కంపెనీ టీటీడీఐ హైదరాబాద్ శివార్లలో మూడో విద్యుత్ పరికరాల ప్లాంట్ ఏర్పాటు కోసం రూ. 562 కోట్ల పెట్టుబడి పెట్టేలా ఒప్పందం కుదుర్చుకుందని వివరించింది. టామ్కాతో కుదిరిన ఒప్పందం ద్వారా 500 ఉద్యోగాలకు ఒప్పందం కుదర్చుకున్నట్లు ప్రభుత్వం చెప్పింది.

### 'భూ భారతి'ని దుర్వినియోగం చేస్తే

# ఉపేక్షించం: మంత్రి పొంగులేటి

'భూ భారతి' చట్టాన్ని ఎవరు దుర్వినియోగం చేసినా ఉపేక్షించేది లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%౯౦%తమ ప్రభుత్వం రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని అన్నారు. రైతు లేనిదే.. రాజ్యం లేదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచనతో ఈ చట్టం తీసుకువచ్చామని తెలిపారు. గ్రామ పరిధిలో ఉండే అధికారులతోనే ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారదర్శకంగా ఈ చట్టాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం చేసిన ధరణి వల్ల రైతులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, భూ వివాదాలు పెరిగాయే కానీ తగ్గలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. స్థానిక ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం నడుస్తోందని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరగలేదన్నారు. కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ అవగాహన సదస్సుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎంఎల్ఏ వేముల వీరేశం, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్‌బాబుకు ఈడీ సమన్లు



హైదరాబాద్: సాయిసూర్య డెవలపర్స్, సురాఙనా గ్రూప్ ఆఫ్ కంపెనీల మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ సంస్థలకు ప్రచారకర్తగా పనిచేసిన ప్రముఖ సినీ నటుడు మహేశ్బాబుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీచేసింది. సాయిసూర్య డెవలపర్స్ కంపెనీ నుంచి మహేశ్బాబుకు రూ.5.9 కోట్లు చెల్లించినట్టు ఈడీ అధికారులు ఆధారాలు సేకరించాురు. దీంతో ఈ నెల 28న బషీర్బాగ్లోని ఈడీ ఆఫీసులో హాజరుకావాలని సోమవారం సమన్లు జారీచేశారు. సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీలైన సాయిసూర్య డెవలపర్స్, భాగ్యనగర్ ప్రాపర్టీస్ సంస్థల్లో ఈ నెల 16న ఈడీ సోదాలు చేసిన విషయం తెలిసిందే. ఈ సోదాల్లో రూ.100 కోట్ల అక్రమ లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలను ఈడీ గుర్తించింది. రూ.74.5 లక్షలు నగదు సీజ్ చేసింది. మహేశ్బాబుకు చెక్కుల రూపంలో రూ.3.4 కోట్లు, నగదు రూపంలో రూ.2.5 కోట్లు చెల్లించినట్లు ఈ సోదాల్లో ఆధారాలు లభించాయి. దీంతో ఆయనకు ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారు. విచారణకు వచ్చే సమయంలో పాన్కార్డ్, బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన పాస్బుక్స్ను తీసుకురావాలని సూచించారు.

**ఇదీ కేసు నేపథ్యం**

సాయితులసి ఎన్క్లేవ్, షణ్ముఖ నివాస్లో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో బాధితులు నవంబర్లో ఈ సంస్థలపై సైబరాబాద్ ఈవోడబ్ల్యూకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు 11 కేసులు నమోదు చేుశారు. ఈ కేసుల్లో సాయిసూర్య డెవలపర్స్ ప్రొప్రైటర్ కె. సతీష్చంద్ర గుప్తా, భాగ్యనగర్ ప్రాపర్టీస్ ప్రమోటర్ నరేంద్ర సురానాను నవంబర్లోనే అరెస్ట్ చేశారు. గ్రీన్ మెడోస్ ప్రాజెక్ట్ పేరుతో మోసాలకు పాల్పడినట్లు సతీష్చంద్ర గుప్తాపై సిటీ సెంట్రల్ క్రైమ్ స్టేషన్లోనూ గతేడాది కేసు నమోదైంది. ఈ ఎఫ్ఐఆర్ల ఆధారంగా ఈడీ అధికారులు మనీలాండరింగ్ కోణంలో ఈసీఐఆర్ నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. సాయిసూర్య డెవలపర్స్, భాగ్యనగర్ ప్రాపర్టీస్ సంస్థలు రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో సాయితులసి ఎన్క్లేవ్, షణ్ముఖ నివాస్ పేరుతో వెంచర్లు వేశాయి. సాయిసూర్య డెవలపర్స్ ఒక్కో ప్లాట్కు రూ.3.25 కోట్ల చొప్పున కొనుగోలుదారులతో ఒప్పందాలు చేసుకుని, అడ్వాన్స్గా రూ.1.45 కోట్ల చొప్పున వసూలు చేసింది. అయితే, ఒకరికి విక్రయించిన ప్లాట్ను మరికొందరి పేర్లపై రిజిస్టర్ చేసి వందల కోట్ల రూపాయల మోసానికి పాల్పడిందని ఆరోపణలు ఉన్నాయి. ఇలా సంపాదించిన డబ్బును ఇతర సంస్థలకు మళ్లించింది. ఈ క్రమంలోనే నటుడు మహేశ్బాబుకు రూ.5.9 కోట్లు సాయిసూర్య డెవలపర్స్ నుంచి చెల్లించినట్లు ఈడీ గుర్తించింది. దీనిపై మరింత సమాచారం సేకరించేందుకు ఆయనకు సమన్లు జారీచేశారు.




## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత: రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భారతదేశ ప్రకృతిని పవిత్ర మనసుతో దేవతగా పూజించే దేశం. భూమిని తల్లిగా భావించే తత్వం మన దేశానికి ఉన్న ప్రత్యేకత అని ప్రకృతిని దైవంగా చూసే మన సాంప్రదాయం అని అన్నారు.ప్రపంచ ధరత్రీ దినోత్సవం సందర్భంగా రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి సమస్త జీవరాశులకూ ఆధారమని పేర్కొన్నారు. పుడమి తల్లి మానవాళి జీవనానికి అవసరమై గాలి, నీరు, ఆహారం, ఉపాధి కల్పిస్తోందన్నారు. వాతావరణ మార్పులు వంటి ఇతరత్రా చర్యలతో ప్రకృతి వనరులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణ భక్తులు కావాలి. ప్రతి పౌరుడు ప్లాస్టిక్ ను తగ్గించి పర్యావరణహితమైన వస్తువులు వాడటం. పచ్చదనం పెంపుదలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని అన్నారు ఇక్కడ సామాజిక బాధ్యతతో పాటు వ్యక్తిగత భద్రత దాగి ఉంది భారతదేశ సంస్కృతిలో నిక్షిప్తమైన ప్రకృతి ప్రేమను నేటి తరాలకు తెలియజేయాలి భవిష్యత్ తరాల కోసం పచ్చని భూమిని అందించడమే మనం గొప్ప బాధ్యతగా చేపట్టాలని అన్నారు



## రైతు బిడ్డకు ఇంటర్లో టాప్ ర్యాంక్

తుర్కయంజాల్,వార్త మిర్రర్:రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతుబిడ్డ తెలంగాణ ఇంటర్ ఫస్టియర్లో టాపర్గా నిలిచింది. ఇబ్రహీంపట్నం మం. పోచారానికి చెందిన నగేశ్ గౌడ్-సబిత దంపతుల కూతురు శ్రీవార్షిక BPCలో 470 మార్కులకు 468 మార్కులు సాధించింది. ఇంగ్లిష్,సంస్కృతంలోనే ఒక్కో మార్కు రాలేదు. మిగతా అన్ని సబ్జెక్టుల్లో ఫుల్ మార్క్స్ వచ్చాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో తెలంగాణ స్టేట్ టాప్ ర్యాంకర్గా రైతు బిడ్డ నిలవడం గర్వకారణం. శ్రీవార్షిక కు మాల మహానాడు రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కాలురి రవిశేఖర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్నెట్ ఫలితాల్లో
## స్టేట్ ర్యాంక్ సాధించిన నిరసన మెట్ల శివ కుమార్

**ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి లో 437/440 సాధించిన శివకుమార్:**



దేవరకొండ ఏప్రిల్ 22 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణం అయ్యప్ప నగర్ కాలనీకి చెందిన నిరసన మెట్ల వెంకటయ్య-శైలజాల కుమారుడు శివ కుమార్ హైదరాబాదులోని షేక్ పేట లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి చదువుతున్న నిరసన మెట్ల శివకుమార్ మంగళవారం నాడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 437/440 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించడం జరిగింది. నిరసనమెట్ల శివకుమార్ బంధువులు తల్లిదండ్రులు ఇంటర్మీడియట్ లో స్టేట్ లెవెల్ లో మంచి మార్పులు సాధించినందుకు గాను వారు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారి బంధువులు శ్రేయోభిలాషులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజల్,వార్త మిర్రర్:

నియోజకవర్గంలో ప్రతి పాఠశాలలు ను ఆదర్శ పాఠశాలలు గా తీర్చిదిద్దానని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ ప్రభుత్వ పాఠశాలను రంగారెడ్డి జిల్లా డీఈవో తో కలిసి పరిశీలించారు. పాఠశాలలో సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.తక్షణమే ఏడుగురిని ఉపాధ్యాయులను అపాయింట్ చేయాలని డీఈవో తో కోరారు.అదనంగా త్వరలోనే స్కూల్ బిల్డింగ్ ను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్ రెడ్డి,ఎంఈవో జగదీష్, మాజీ కౌన్సిలర్స్ కోషిక ఐలయ్య,కొత్తకూర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు సామ భీం రెడ్డి,మర్రి మహేందర్ రెడ్డి,కుంట గోపాల్ రెడ్డి, రేవలి యాదగిరి, పూజారి శంకరయ్య గౌడ్,కొంతం వెంకట్ రెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్,ఓర్సు శ్రీనివాస్, ఎలిమేటి వెంకట్ రెడ్డి, భద్రయ్య, జంగయ్య,చెక్క ప్రశాంత్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు,తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను చరిత్రలో నిలిచిపోయే రోజుగా నిలుపుదాం -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహించే సభలో చరిత్రలో నిలిచిపోయే రోజుగా నిలుపుదాం అని అన్నారు తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతులకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్దన్నారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు.

## పెద్ద మునిగల్ లో అంగన్వాడి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు:



నేరేడు గొమ్ము ఏప్రిల్ 22 వార్త మిర్రర్ :నేరేడు గొమ్ము మండలం పెద్ద మునిగల్ గ్రామంలో ఉన్న రెండు సెక్టార్ లలోనీ అంగన్వాడి కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ పీ.శోభ హాజరయ్యారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పోషణ పక్షంలో భాగంగా ప్రతి ఒక్కరు సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణులు బాలింతలు కిశోర బాలికలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆమె తెలియజేశారు. అదేవిధంగా రక్తహీనతతో ఏ ఒక్కరు కూడా బాధపడకూడదు అని దాన్లో భాగంగా తిరుధాన్యాల ప్రాముఖ్యతను గురించి ఆమె వివరించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా మూడు సంవత్సరాల వయసు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే లో భాగంగా వారు చేసిన ఫ్రీ స్కూల్స్ యాక్టివిటీస్ ను పిల్లల తల్లిదండ్రులకు చేసి చూపించడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో వచ్చిన ఉచిత పాఠశాల పుస్తకాల సిలబస్ ప్రకారం నిర్వహించడం కథల పుస్తకాలు ఆట వస్తువులు వారు చేసిన సృజనాత్మకత కార్యక్రమాలను కూడా వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ అరుణ భాగ్యమ్మ శోభ నీల లక్ష్మి అంబానీ శారద జయమ్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్ష గ్రాడ్యుయేషన్ డే





మిర్యాలగూడ ఏప్రిల్ 22:- (వార్త మిర్రర్ ) మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధి మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెంలో 1, 2, 3, 4 అంగన్వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశానుసారం పోషణ పక్షం షెడ్యూల్ లో భాగంగా మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం చేయడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బొందు పార్వతి, సిహెచ్ రామానుజమ్మ, జి.రజిత, ఎం.లలితమ్మ హెల్పర్స్ జి లక్ష్మి, వి.లక్ష్మీలు పాల్గొన్నారు. మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ పరిధిలోని శాంతినగర్ అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం షెడ్యూల్ లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ సంసిద్ధ కార్యకలాపాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. సెక్టార్ సూపెర్వైజర్ ఎం లీలాకుమారి మాట్లాడుతూ పూర్వప్రాథమిక విద్య పై ఆటవస్తువులు, పూర్వప్రాథమిక బుక్స్ ప్రదర్శన నిర్వహించి అవగాహనకల్పించారు. విద్య సంవత్సరంలో అంగన్వాడి కేంద్రంలో శారీరక, సామాజిక, వ్యక్తిగత, భావోద్వేగ, మేధోవికాసం నేర్చుకున్న నైపుణ్యాలను బట్టి పిల్లలకు 5 స్టార్స్ ఇచ్చారు. అంగన్వాడిలో తీసే బరువులు, ఎత్తులు, జబ్బ చుట్టు కొలతల బట్టి తీవ్ర లోప పోషణ పిల్లలకు బాలామృతం ప్లస్ ఇవ్వబడునని తెలిపారు. కార్యక్రమములో సూపెర్వైజర్ సిహెచ్.పద్మ. అంగన్వాడీటీచర్స్. జి.విజయ, బి.రజిని, కె.స్వరూప, జె.నాగలక్ష్మి, ఎన్.భారతి, ఆయా మంగమ్మ, ఆర్పి విజయలు పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురం సెక్టార్ పరిధిలో, ముత్తిరెడ్డి కుంట 1. 2, 3 అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ సంసిద్ధ కార్యకలాపాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంపై ప్రోత్సహించే ఆట ఆధారిత అభ్యాసం పై పిల్లలకు ప్రదర్శన నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల పోర్ట్ పోలియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్.వైజర్ నాగమణి పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు రెహానా సుల్తానా, అంజలిదేవీ, నాగమణి,అంగన్వాడి హెల్పర్స్ హైమావతి, నాగలక్ష్మీ, సైదమ్మ, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## రూ.20 లక్షలతో బ్రిడ్జి నిర్మించారు వదిలేశారు

**- బ్రిడ్జ్ కు ఇరువైపులా సిమెంట్ రోడ్డులు నిర్మించరా?**






మిర్యాలగూడ ఏప్రిల్ 22:-( వార్త మిర్రర్) బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయి 23 నెలలు అవుతున్న రాకపోకలు జరిపేందుకు నేటి వరకు సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో రెండు వార్డుల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జిపై నుంచి రాకపోకలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులు దృష్టికి పలుసార్లు వినతులు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన కనిపించలేదని కాలనీవాసులు వాపోయారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 43 వార్డు-29 వ వార్డుకు మధ్య వారిదిగా బ్రిడ్జ్ ను గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15 మే 2023 రోజున గీతా మందిర్ ఓవర్ హెడ్ ట్యాంక్పక్కన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైన బ్రిడ్జి నిర్మాణం 20 లక్షల రూపాయల వ్యయంతో అప్పటి ఎమ్మెల్యే భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ భార్గవ్ లు ప్రారంభించారు. బ్రిడ్జి పనులు పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఆ బ్రిడ్జి పైనుంచి రాకపోకలు ప్రారంభించేందుకు నాటి ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం పట్టించుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైన అధికారంలో ఉన్నా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నైనా బ్రిడ్జి పైనుంచి రాకపోగాలను త్వరితగతంగా ప్రారంభించాలని కాలనీవాసులు కోరుతున్నారు. బ్రిడ్జ్ కు ఇరువైపులా సిమెంటు రోడ్డులను నిర్మాణం చేపట్టాలని, అందుకు అనుగుణంగా నిధులు మంజూరు చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో 43వ వార్డు, 29 వ వార్డు వారిదిగా ఉన్న బ్రిడ్జి పైనుంచి రాకపోకలు ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు ఆ స్థలాన్ని సందర్శించాలని, సిమెంటు రోడ్డు నిర్మాణముతో పాటు డ్రైనేజీ సౌకర్యం మౌలిక సౌకర్యాల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ ను వివరణ కోరగా రోడ్డు నిర్మాణానికి అంచనా వేశామని అనుమతి రాగానె రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.



## ఇంటర్ ఫలితాలలో మాస్ట్రో కళాశాల విద్యార్థుల ప్రభంజనం.

కోరుట్ల( వార్త మిర్రర్) ఏప్రిల్ 22.

స్టేట్ ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో కోరుట్ల మాస్ట్రో కళాశాల విద్యార్థుల ప్రతిభ చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసి లో తుబా ఆనం 470 మార్కులకు గాను 465, మార్కులు బైపీసీ విభాగంలో ఏం డీ నిషాయత్, ఉజ్మా 436, సి ఈ సి విభాగంలో ఎంభేరి జాగృతి 500 మార్కులకు గాను 489, ద్వితీయ సంవత్సరం ఎంపీసి విభాగం లో కొమ్మనపల్లి మనోత్ర 1000 మార్కులకు గాను సంకోజు నిహారిక 993 బైపీసీ విభాగంలో మార్కులకు గాను సైస్త నూరిన్ 992 సి ఈ సి విభాగం లో మార్కులకు గాను జోగ మహాలక్ష్మి 984 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, తల్లి దండ్రులకు అధ్యాపకులకు కృత్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్ ఆకుల రాజేష్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు:

వార్త మిర్రర్ మోత్కూర్ ఏప్రిల్ 22

దాచారం గ్రామంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు ఆదేశానుసా రము వరంగల్ ఎల్కతుర్తిలో 27న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి గ్రామ సభ నిర్వహించడం జరిగింది .ఈ గ్రామ సభకు మోత్కూరు మండల అధ్యక్షులు పొ నేబోయిన రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్ రెడ్డి మాజీ రైతుబంధు అధ్యక్షులు కొండ సోమల్లు తదితరులు పాల్గొన బి ఆర్ఎస్ దాచారం గ్రామ శాఖ అధ్యక్షులు వస్తా ద్ మాజీ సర్పంచ్ అం డెం రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంలో వరంగల్లో ఏర్పాటు చేస్తున్నటువంటి ఈ భారీ బహిరంగ సభను కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంల గ్రామ శాఖ అధ్యక్షులు కడ మంచి వస్తాద్ మాజీ సర్పంచ్ అండెం రాజిరెడ్డి కొమురయ్య శ్రీరాముల నరేష్ దొంతర పోయిన రాజు శ్రీరాముల నవీన్ సాదుల నరసయ్య సమ్మటి చంద్రయ్య జి నుకుల యాదయ్య మాతంగి మల్లయ్య చంద్రయ్య నరేందర్ ఆకుల ఐలయ్య పన్నాల నవీన ఉండాటి ఎల్లయ్య సూరారం రాజు ఆకుల అంజయ్య ముక్కామల మహేష్ సూరారం సైదులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మొక్కల పెంపక కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో శేషగిరి శర్మ

మిర్యాలగూడ ఏప్రిల్ 22:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంకు తండాలో మొక్కల పెంపకం కేంద్రాన్ని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో మొక్కల పెంపకం లక్ష్యం 8000 మొక్కలన్నారు. మొక్కలను సంరక్షించాలని పంచాయతీ కార్యదర్శినీ కోరారు. జూన్ నెలలో వర్షాలు పడిన తర్వాత ప్రభుత్వ సూచనల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించబడుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందరు నర్సరీలలో మొక్కలను పెద్దగా పెంచి పెద్ద సైజు మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.



## వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 22

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ బి ఎస్ లత అధికారులను ఆదేశించారు. మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండల అల్లీపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు, టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూమ్, పౌర సరఫరాల అధికారి, ఎఫ్.పి.ఓ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్లు వోరుగంటి రాజలింగం, సీఈఓ కొల్లూరి రాకేష్, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

మిర్యాలగూడ ఏప్రిల్ 22:-( వార్త మిర్రర్) పౌష్టికాహారంతోనే రోగనివారణ సాధ్యమవుతుందని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ అన్నారు. ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని చిల్లపురం సెక్టార్ వాటర్ ట్యాంక్ తండా అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశానుసారం షెడ్యూల్లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ప్రీస్కూల్ సంసిద్ధ కార్యకలాపాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంపై ప్రోత్సహించే ఆట ఆధారిత అభ్యాసంపై పిల్లలకు ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల పోర్ట్ పోలియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి శర్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు 1000 రోజుల ప్రాముఖ్యతను గూర్చి గర్భిణీ గర్భం ధరించిన నాటి నుండి తీసుకోవలసిన సమతుల ఆహారం, ఆరోగ్య తనిఖీలు, హిమోగ్లోబిన్ 12 కంటే తక్కువ ఉండకుండా పౌష్టికాహార ప్రాముఖ్యత సమతుల ఆహారం తీసుకోవాలని కోరారు. వైద్యశాఖ ఇస్తున్న ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లను గర్భిణీ బాలింతలు ఉపయోగించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా సెక్టార్ సూపర్వైజర్ వాణి మాట్లాడుతూ గర్భిణీలకు బిపి అదుపులో ఉండేలాగా జాగ్రత్త వహించాలని, గర్భిణీ ప్రసవించిన తర్వాత బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టాలని వేరే ఏ ద్రావణాలు ఇవ్వరాదని ఆరు నెలలు నిండిన బిడ్డకు అందించే అనుబంధ పోషకాహారం గురించి వివరించి చెప్పారు. చిల్డ్రన్ కార్యక్రమ నిర్వహణను గూర్చి వివరించారు. ప్రీస్కూల్ సిలబస్ గురించి ప్రీస్కూల్ కార్నర్స్ గురించి ప్రీస్కూల్ వర్క్ బుక్స్. పిల్లలకు ఆటపాటలతో అందించే అభ్యాసన గురించి ప్రీస్కూల్ పిల్లల తల్లులకు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు కౌమార బాలికలు, పిల్లలకు రక్తహీనత గురించి అవగాహన కల్పించి పోషణ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీఓ ఎం.రమేష్,సూపర్వైజర్ వాణిగ్రామ




కార్యదర్శి జ్యోతి, అంగన్వాడీ టీచర్లు బుజ్జి, నాగలక్ష్మి అంగన్వాడి హెల్పర్లు, ద్వాలి, వైద్యారోగ్యశాఖ ఆశా కార్యకర్త మంగమ్మ పాల్గొన్నారు.

# చందంపేటలో భూభారతి అవగాహన సదస్సు అభినందనీయం

**ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా భూమికి భూదార్**

**నిరుపేదలకు చేరువయ్యేలా రూపొందించిన భూభారతి చట్టం**

**చందంపేటలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక ధన్యవాదాలు**

**పాత తెల్దేవరపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మేడమోని మల్లేష్ యాదవ్**



చందంపేట ఏప్రిల్ 22 వార్త మిర్రర్ భూభారతి చట్టం పేదల పాలిట గొప్ప వరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని చందంపేట మండల కేంద్రంలో నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే బాలునాయక్ కు ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మోడమోని మల్లేశ్ యాదవ్. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం పాత తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మేడమోని మల్లేష్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం నాడు చందంపేట మండల కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాన్ని ఈ మారుమూల మండల కేంద్రంలో నిర్వహించడం గొప్ప విషయం అని వారు అన్నారు.భూ భారతి చట్టం రైతుల చట్టం భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అని ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ అని భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ ,భూధాన్,అసైన్డ్, దేవాదాయ,భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సీసీఎల్ఏ కి అధికారాలు అని ఆయన తెలిపారు. చందంపేట మారములకు మండల కేంద్రంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నప్పటికీ వారందరికీ ఆసరాగా భూభారతి చట్టం ఉపయోగపడుతుందని ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని ప్రజలందరికీ చేరువయేలా మండల కేంద్రంలో చేపట్టడం పట్ల ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చమని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్ముదైతే ఎమ్మార్వో, ఆర్డీవో,జేసీ,కలెక్టర్,కు అప్పీలు చేసుకొని పరిష్కరించు కోవచ్చాన్నారు ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు..ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు పేదలు కోర్ట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేది అని ధరణి అన్నదమ్ములు కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు.ఇకపై గ్రామాలలో మీ సమస్యలు తెలుసుకోవడానికి రెవెన్యూ అధికారులే మీ ఇంటి వద్దకు వస్తారని ప్రజలు చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగేది ఉండదని అని ఆయన తెలిపారు.ఈ చట్టం వలన అధికారులే కాకుండా తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం కూడా ఈ చట్టంలో ఉందన్నారు. భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ అధిష్టానానికి నాయకులకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సబ్ కా సాత్ ... సబ్ కా వికాస్" మోది లిబీజేపీ ప్రభుత్వంతో సాధ్యం.

### స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ సత్తా చాటుతుంది

వార్తా మిర్రర్ మోత్కూరు ఏప్రిల్ 22కరోనా కష్టకాలం నుండి 2029 వరకూ ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ, మరియు ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (%ాపీ+ఈ%) అనేది రహదారుల్లేని గ్రామాలకు అన్ని కాలాల్లోనూ అనుకూలంగా ఉండే రహదారిని నిర్మించే కేంద్ర ప్రభుత్వ పథకం, మహాత్మా గాంధీ ఎన్ ఆర్ ఈ జి ఏ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లోని మౌలిక సదుపాయా గ్రామాలలో సిసి రోడ్లు మరుగుదొడ్లు మొదలగునవి బీజేపీ ప్రభుత్వ మోదీ గారి హయాంలో భారత్ ను ప్రపంచంలో అభివృద్ధికి ఐకానిక్ తీర్చిదిద్దారని అన్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు బిల్లు కు ఆమోదం తెలపడంతో పాటు గతంలో ట్రిపుల్ తలాక్ వంటి ముస్లిం మైనార్టీ సమాజానికి కీడు చేసే చట్టాలను రద్దుపరచడం వలన నిజమైన ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి ఎంతో మేలు జరుగుతున్నదని , వారి అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పాటు అవుతున్నదని అన్నారు. బీజేపీ పార్టీ జెండా ప్రతి ఉరిలో రెపరెపలడాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని ప్రతి గ్రామం నుంచి పోటీ చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసుధన్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



ప్రధాన కార్యదర్శి రదరపు మల్లేశం, గుంటి సతీష్, లేలెల్ల బాల నర్సయ్య, నల్ల పోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ మృతికి సంతాప సూచకంగా

## ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకం అవనతం



మిర్యాలగూడ , ఏప్రిల్ 22:-( వార్త మిర్రర్) పోప్ ఫ్రాన్సిస్ మృతికి సంతాప సూచకంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాలను మంగళవారం అవనతం చేశారు. ఈ నెల 22, 23న ప్రభుత్వ సంతాప దినాలుగా పాటించాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి జి.పార్థసారథి జారీ ఆదేశాలు అందుకున్న అధికారులు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో సంతాపం ప్రకటించారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియం మైదానంలో ఉన్న వంద అడుగుల జాతీయ పతాకాన్ని కూడా అవనతం చేశామని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. అదే విధంగా పట్టణం, పలు గ్రామాల్లోనీ చర్చిలలో పోప్ ఫ్రాన్సిస్ మృతికి సంతాపం ప్రకటించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## కిష్టంపేటలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 22 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆయిల్ పామ్ పంట సాగుపైన అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా రాయికల్ వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని, చీడ పీడల బెడద తక్కువ ఉంటుందని, కోతుల బెడద ఉండదని ప్రస్తుతం టన్ను ధర సుమారు రూ.21000/- రూపాయలకు చేరుకుందని, రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని, దీని సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దయెత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహిస్తున్నాయని ఆసక్తి గల రైతులు మీ వ్యవసాయ విస్తరణ అధికారికి, లేదా ఉద్యానవన విస్తర్ణ అధికారికి దరఖాస్తులు ఇవ్వవలసింది గా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సృజన, ఉద్యానవన విస్తరణ అధికారి రాజేష్, మాజీ ఉపసర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిరిపురం సత్తయ్య, ఎఫ్.పి.ఓ డైరెక్టర్, భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమల శంకర్, రైతు నాయకులు బొంతల ఆదిరెడ్డి, కచ్చకాయల శేఖర్, పోతని శేఖర్, రైతులు పాల్గొన్నారు.



## లెనిన్ చూపిన మార్గం ఆచరణీయం

### సీపీఎం నాయకులు మల్లేశ్

మిర్యాలగూడ ఏప్రిల్ 22:- (వార్త మిర్రర్) లెనిన్ చూపిన మార్గంలో నడవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. లెనిన్ 155 వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో లేనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమని భావనలను తీసుకువచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను ఆవిష్కరించి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన దిశాలి అన్నారు. సిద్ధాంతం విజయం సాధించాలంటే ఆచరణలోకి తెచ్చే అగ్రగామి దళం లాంటి శ్రామిక వర్గ పార్టీ ఉండాలని బోధించడమే గాక పాలకవర్గ పార్టీలకు భిన్నంగా దాన్ని ఎలా నిర్మించుకోవాలో కూడా ఆచరించి చూపిన దార్శనికుడు లెనిన్ అన్నారు. దాన్ని ప్రచారంతో జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రచార సాధనాలు ఉండాలని ప్రజా పత్రికల వరవడికి నాంది పలికారు.. ఇందులో ఒక్కొక్కటి చేయడానికి ఒక్క జీవితకాలం చాలదన్నారు. అయినా చెప్పిన మాటలన్నీ నేటి సమాజంలో అమలవుతున్నాయన్నారు. ఆయన చెప్పిన సామ్రాజ్యవాదం ద్రవ్య పెట్టుబడి విశ్వరూపం దాల్చి ప్రపంచీకరణ పేరిట పెత్తనం చేసి ఇప్పుడు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయిన తీరు అమెరికా నుంచి తెలుగు రాష్ట్రాల్లో రొయ్యల వ్యాపారం వరకు కనిపిస్తేనే ఉందన్నారు. ఆయన మార్గంలో నడిచినప్పుడే సమసమాజం నిర్మాణం అవుతుందన్నారు కార్యక్రమంలో సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, బవాండ్ల పాండు, నాయకులు రవినాయక్, శశిధర్రెడ్డి, ఆయూబ్, కోటి రెడ్డి, పథాని శ్రీను, లక్ష్మినారాయణ, పాపి రెడ్డి పాల్గొన్నారు.